క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎంపిక

అమలాపురం టౌన్: జిల్లా ఆర్ట్, హెల్త్ అండ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పార్ట్ టైమ్ కాంట్రాక్ట్ ఇన స్ట్రక్టర్స్ ఫెడరేషన్ స్థానిక యూటీఎఫ్ హోమ్‌లో సోమవారం సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఫెడరేషన్ గౌరవాధ్య క్షుడు సాదా రామకృష్ణ అధ్యక్షతన ఈ సమా వేశం జరిగింది. ఫెడరేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్‌గా గుంట్రు సత్యనారాయణ, అధ్యక్షు డిగా పోలిశెట్టి నరసింహ చంద్రకుమార్, ఉపా ధ్యక్షుడిగా శారదా కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా మోరంపూడి వెంకటేశ్వరరావు, సహాయ కార్య దర్శులుగా పట్నాల రామ వెంకట ప్రకాశ రావు, వలవల దుర్గా భవాని ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని జిల్లా ఫెడరేషన్ ప్రతిని ధులు అభినందించారు.

తాగునీటి ప్రాజెక్ట్‌ను శుభ్రం చేశారు

ఉప్పలగుప్తం: మండలంలోని కూనవరం మం చినీటి ప్రాజెక్ట్ చుట్టూ తుప్పలు పెరిగి అపారి శుభ్యం తాండవిస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మండలం లోని 13 ఓహెచ్‌ఆర్‌ల ద్వారా 8 గ్రామాలకు తాగునీరు సరఫరా అవుతుంది. ఈ విషయం పై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కె.సురేష్ దృష్టికి సాక్షి సమస్య తీసుకెళ్లడంతో ఆయన స్పందించి పం చాయతీ అధికారులతో మాట్లాడారు. సర్పంచ్ వాకపల్లి ఈశ్వరి, ఎంపీటీసీ కాట్రు ధనలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం సిబ్బంది తుప్పల్ని తొలగించి పారిశుధ్య చర్యలు చేపట్టారు.

పంట కాలువల వద్ద ఆక్రమణలు తొలగించాలి

తాళ్లరేవు: పంట కాలువల చెంత ఆక్రమణలు, ఆక్వా వ్యర్థాల కారణంగా సాగునీటి ఇబ్బం దులు తలెత్తుతున్నాయని, తక్షణమే ఆక్రమణ లను తొలగించాలని పలువురు రైతులు డిమాండ్ చేశారు. సోమవారం కోరంగి పం చాయతీ పరిధిలోని పంట కాలువల పరిస్థితిని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, రైతులు పరిశీలించారు. స్థానిక సీతారామపురం పెట్రోల్ బంకు వద్ద కల్వర్టును పలువురు ఆక్ర మించి వ్యాపార దుకాణాలుగా మార్చేశారని వాపోయారు. కార్యక్రమంలో సీపీఎం మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు, అత్తిలి బాబూరావు, రైతులు పాల్గొన్నారు.

జైభీమ్ క్రికెట్ టోర్నీ విజేత గాడిమొగ



గాడిమొగ జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న సూర్యప్రకాష్

యానాం: దరియాలతిప్ప క్రీడామైదానంలో గత కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న జైభీమ్ వెయిట్ టెన్నిస్‌బాల్ నాకౌట్ క్రికెట్ టోర్నమెంట్ ఫైన ల్స్‌లో గాడిమొగ జట్టు ఘన విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. పదిరోజుల పాటు 34 జట్లు హోరాహోరీగా తలపడ్డ ఈ క్రికెట్ టోర్న మెంట్‌లో ఫైనల్స్ దరియాలతిప్ప, గాడిమొగ జట్ల మధ్య సోమవారం జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ పెండెం సూర్యప్రకాష్ విన్నర్ గాడిమొగ జట్టుకు, రన్నర్‌గా నిలిచిన దరియాలతిప్ప జట్టుకు ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో మల్లవ రపు దయ, జిల్లెల్ల శ్రీకాంత్, రెయ్య రాజు, జైభీ మ్‌టోర్నీ ఆర్గనైజర్ నవీన్, సురేష్ పాల్గొన్నారు.

12వ వార్డు ఓటరు జాబితా ప్రచురణ

ముమ్మిడివరం: ముమ్మిడివరం నగర పంచాయతీ 12వ వార్డు ఎన్నికకు సంబంధించి సోమవారం ఓటర్ల జాబితాను ప్రచురించామని కమిషనర్ జి.లోవరాజు తెలిపారు. జాబితా ప్రతులను నగర పంచాయతీ, తహసీల్దార్, ఎంపీడీఓ కార్యా లయాలతో పాటు ఎన్నికల నమోదు అధికారి కార్యాలయం, అమలాపురం ఆర్డీఓ కార్యాలయం లో ఉంచామన్నారు. మార్పులు, చేర్పులుంటే ఓటరు నమోదు అధికారికి దరఖాస్తు చేసుకో వాలని సూచించారు.

ఇజ్రాయిల్‌కు సత్కారం



ఇజ్రాయిల్ దంపతులను సత్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

అల్లవరం: అల్లవరం మండలం గోడి గ్రామంలో రాష్ట్ర మాదిగల పొలిటికల్ జేఏసీ చైర్మన్, ఎమ్మె ల్సీ అభ్యర్థి బొమ్మి ఇజ్రాయిల్‌ను మాదిగ రిజ ర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం గజమాలతో సత్కరించి అభినం దించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు గంపల సత్య ప్రసాద్, కొల్లి సూర్యా రావు, దుర్గాప్రసాద్, సత్తిబాబు పాల్గొన్నారు.

గజవాహనంపై ఊరేగింపు

యానాం: యానాంలో భూసమేత వేంకటేశ్వర స్వామివారి కల్యాణోత్సవాలను పురస్కరిం చుకుని సోమవారం రాత్రి నిర్వహించిన గజవా హనోత్సవం వైభవంగా జరిగింది. గ్రంధి సోమగ ణపతిరావు కుమారులు, మనుమలు ఉత్సవదా రులుగా నిర్వహించిన వాహనోత్సవంలో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్, ఆర్‌ఏఓ మునిస్వామి, డీటీ సత్యనారాయణన్, మున్సి పల్ ఇన్‌చార్జి కమిషనర్ కె.రామకృష్ణ తదితరులు పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు.

సమ్మర్‌లో కూల్.. కూల్..

- పాత సీసాలో కొత్త 'కలర్' సోడా
- గోలీ సోడాపై మనసు పారేసుకుంటున్న యువత



మార్కెట్‌లో సందడి చేస్తున్న గోళీసోడాలు



గోళీసోడాల తయారీలో నిమగ్నమైన సిబ్బంది

తాళ్లరేవు: ఒకప్పుడు గోళీసోడాకు ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. ఇంటికి బంధువులు వచ్చినా, ఏ ఇం ట శుభకార్యం జరిగినా గోళీ సోడా కియ్ మంటూ సందడి చేసేది. ఏ ప్రాంతంలోనైనా, ఏ దుకాణంలో నైనా గోళీసోడా ఉండాల్సిందే. మామూలు సోడా, నిమ్మ సోడా, కలర్ సోడా అంటూ పెద్ద ఎత్తున విక్ర యాలు సాగించేవారు. కొందరైతే తోపుడు బండ్లలో సోడాలను మాత్రమే విక్రయిస్తూ జీవనం సాగించే వారు. ముఖ్యంగా వేసవి వచ్చిందంటే చాలు వేసవి తాపాన్ని తీర్చడంలో గోళీ సోడా వినియోగం చాలా ఎక్కువగా ఉండేది. ముఖ్యంగా 1990వ దశకంలో గోళీసోడా ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసిం ది. అయితే బహుళ జాతి సంస్థల శీతల పానీయాల వినియోగం పెరిగిన తరువాత గోళీసోడా కనుమరు గవుతూ వచ్చింది.

పాత గోళీసోడా కొత్తగా...

ఇటీవల పాత గోళీసోడా కొత్తగా తయారై మార్కె ట్‌లో మరోమారు సందడి చేస్తుంది. ఔత్సాహిక వ్యాపారవేత్తలు పాత గోళీసోడాను కొత్త కలర్ సోడాగా మార్చి కొత్త కొత్త ఫ్లేవర్‌లతో వివిధ రకాల రుచులతో కూల్ డ్రింక్స్‌ను తలదన్నేలా తయారు చేస్తున్నారు. లెమన్, ఆరెంజ్, గ్రేప్, బ్లూబెర్రీ, స్ట్రాబె ర్రీ, పైనాపిల్ తదితర రుచుల్లో తయారైన గోళీ సోడాలు అమలాపురం జిల్లావ్యాప్తంగా మారుమూల ప్రాంతాల్లో సైతం విక్రయాలు సాగిస్తున్నారు. కొత్తగా వస్తున్న ఈ గోళీ సోడాలపై ప్రధానంగా యువత మనసు పారేసుకుంటు న్నారు. మరోవైపు స్థానికంగాను ఇదే తరహాలో యూనిట్ల ప్రారంభానికి యువత ముందుకొ స్తున్నారు. ఇటీవలే తాళ్లరేవు మండల పరిధిలోని కోరంగి సొసైటీ గొడౌన్‌లో కొత్తగా నైంటీస్ గోళీ సోడా తయారీ యూనిట్‌ను ప్రారంభించారు.

నాన్నే నాకు స్ఫూర్తి



నా తండ్రి వీర్రాజు కాకినాడ జగన్నాథపురంలోని చంద్రిక థియేటర్ వద్ద పాన్‌షాపు నిర్వహిస్తూ గోళీసోడా వ్యాపారం చేసేవారు. ఆయన స్ఫూర్తితోనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలి పది మందికి ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో నైంటీస్ గోళీసోడా పేరుతో కోరంగి సొసైటీ గొడౌన్‌లో తయారీ యూనిట్‌ను ప్రారంభించాను. మా ప్లాంటులో మినరల్ వాటర్‌తో పూర్తి హైజెనిక్‌గా సోడాలను తయారు చేస్తున్నాం. గోళీ సోడాలన్నీ శుచిగా, రుచిగా, ఆరోగ్యకరంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

– లంకాడ వెంకటేష్, నైంటీస్ గోళీసోడా వ్యవస్థాపకుడు

ప్రజా అవసరాల మేరకు నిధులు కేటాయిస్తున్నాం

కౌన్సిల్‌లో నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్

ముమ్మిడివరం: నగర పంచాయతీలో ప్రజా అవస రాల మేరకు నిష్పక్షపాతంగా నిధులు కేటాయించి ఆయా వార్డుల్లో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. నగర పంచాయతీ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన కౌన్సిల్ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లా డారు. ప్రతిపక్ష నేత ములపర్తి బాలకృష్ణ మాట్లా డుతూ 15 మంది అదనపు పారిశుధ్య కార్మికులను నియమించినా పారిశుధ్యం మెరుగు పడలేద న్నారు. నగర పంచాయతీలో ఎక్కడ పడితే అక్కడ అక్రమ లేఅవుట్లు, మంచినీటి కొరత వంటి పలు సమస్యలు పట్టిపీడిస్తున్నాయంటూ ప్రతిపక్ష టీడీపీ సభ్యులు సమావేశం నుంచి వాకౌట్ చేశారు. దీనిపై స్పందించిన చైర్మన్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల కోసం పార్టీలకతీతంగా అన్ని వార్డులకు నిధులు సమకూరుస్తున్నామన్నారు. ప్రజలకు సంక్షే మం, అభివృద్ధి ఫలాలను సక్రమంగా అందిస్తు న్నామని చెప్పారు. కాంట్రాక్టర్ పనులు సకాలంలో చేపట్టకపోవడం వల్ల కోటి రూపాయలు వెనక్కి వెళ్లి పోయాయన్నారు. ఎన్నికల కోడ్ వల్ల రూ.90 లక్షల నిధులు వెనక్కి వెళ్లిపోయాయని చెప్పారు. అక్రమ లేఅవుట్ల విషయంలో సర్వే నెంబర్లు సబ్ డివిజన్ చేసి అనుమతి లేని లేఅవుట్లు వేస్తున్న సర్వే నెం బర్లు బ్లాక్ చేయించేందుకు సబ్ రిజిస్టర్ కార్యాల యానికి నివేదించామన్నారు. సమావేశంలో కమిష నర్ జి.లోవరాజు, వైస్ చైర్మన్లు రెడ్డి హేమసుందరి, వేటుకూరి బోసురాజు, కౌన్సిలర్లు, వివిధ శాఖాధి కారులు పాల్గొన్నారు.

నాగేంద్రకు మున్సిపల్ కౌన్సిల్ సత్కారం



నాగేంద్రను సత్కరించి అభినందిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు

అమలాపురం టౌన్: వైఎస్సార్ సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్ మట్టప ర్తి నాగేంద్రను స్థానిక కౌన్సిల్ హాలులో పాలక, ప్రతిపక్ష కౌన్సిలర్లు సోమవారం సత్కరించి అభినం దించారు. కౌన్సిల్ సమావేశానంతరం నాగేంద్రకు కొత్తగా పార్టీపరమైన బాధ్యతలు అప్పగించడంపై కౌన్సిలర్లు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి, వైస్ చైర్మన్లు తిక్కిరెడ్డి వెంకటేష్, కౌన్సిలర్లు దొమ్మేటి రాము, కొల్లాటి దుర్గాబాయి, కట్టోజు సన్న్యయ్య దాసు, దొంగ నాగ సుధారాణి తదితరులు పాల్గొ న్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఒమ్మి అయ్యప్పనాయుడు, ఆర్వో శివాజీ తదితరులు నాగేంద్రకు శుభాకాంక్షలు తెలిపారు.

అంకితభావంతో సేవలందిస్తే గుర్తింపు



సీఐ శివగణేష్ దంపతులను సత్కరించిన ఆర్ఏఓ మునిస్వామి

యానాం: విధి నిర్వహణలో అంకితభావంతో సేవలు అందించడం ద్వారా ప్రజల్లో గుర్తింపు లభి స్తుందని రీజనల్ అడ్మినిస్ట్రేటర్ మునిస్వామి అన్నారు. సోమవారం స్థానిక బుద్ధాపార్క్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ చేస్తున్న శివగణేష్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మునిస్వామి మాట్లాడుతూ నలభై ఏళ్ల పాటు పోలీసు శాఖలో పనిచేసి వివాద రహితుడిగా అందరి మన్ననలు పొందిన సీఐ గూటం శివగణేష్ అభినందనీయుల న్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఆర్ఏఓ నామాడి అప్పారావు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సంక్షేమ సం ఘ వ్యవస్థాపక అధ్యక్షుడు పొనుగుమల్ల విష్ణుమూ ర్తి, కోరుకొండ రాజేంద్రప్రసాద్, గుర్రపు ప్రహ్లా దుడు పాల్గొన్నారు.

వీఆర్వోని బెదిరించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

అమలాపురం రూరల్: అయినవిల్లి మండలం తొత్తర మూడి గ్రామ రెవెన్యూ అధికారి పి.ధనలక్ష్మిని గ్రామ సర్పంచ్, కార్యదర్శి సమక్షంలో దుర్భాషలాడి బెదిరిం చిన మద్దాల సుబ్బారావు, అతడి అనుచరులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ జేఏసీ చైర్మన్ వీఎస్ దివాకర్ డిమాండ్ చేశారు. వీఆర్వోని బెదిరించ డాన్ని రెవెన్యూ జేఏసీ ఆంధ్రప్రదేశ్, రెవెన్యూ జాయిం ట్ యాక్షన్ కమిటీ సమావేశం సోమవారం తీవ్రంగా ఖండించింది. బాధ్యులను అరెస్టు చేయాలని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సాధ నాలు ఏలేశ్వరరావు తదితరులు జిల్లా కలెక్టర్, జేసీ లకు ఫిర్యాదు చేశారు.

ప్రీతి కేసులో న్యాయం జరగాలి



నిరసన తెలుపుతున్న హిందూ చైతన్య వేదిక, విద్యార్థులు

అమలాపురం రూరల్: వరంగల్ కేఎంసీ మెడికల్ కాలేజీ వైద్య విద్యార్థిని ప్రీతినాయక్‌కు న్యాయం జర గాలని అమలాపురం గడియార స్తంభం సెంటర్‌లో హిందూ చైతన్య వేదిక, ఏబీవీపీ, బీజేవైఎం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. ఆమె ఆత్మహత్యకు కారణాలు తెలుసుకుని నిందితుల్ని కఠి నంగా శిక్షించాలని కలెక్టరేట్ వద్ద డాక్టర్ బీఆర్ అంబే డ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్య క్రమంలో వి.సాయిలక్ష్మి, బులుసు జగదీష్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, కంటిపల్లి నరేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

కేబుల్ టీవీ వినోద పన్నుకు ఆమోదం

యానాం: పుదుచ్చేరివ్యాప్తంగా కేబుల్ టీవీ ఆపరే టర్స్ నెలవారీ సబ్‌స్క్రైబర్స్ నుంచి వసూలు చేసే మొత్తంలో 10 శాతం వినోదపు పన్నును మున్సిపాలి టీకి చెల్లించాలన్న స్థానిక పరిపాలనా శాఖ ఫైలుకు మంగళవారం ఎల్జీ తమిళిసై సౌందరాజన్ ఆమోద ముద్ర వేశారు. కేబుల్ ఆపరేటర్లు వినోదపు పన్నును సక్రమంగా చెల్లించకప్రభుత్వం లక్షల్లో ఆదాయాన్ని కోల్పోతుందన్నారు. వినోపు పన్నును చెల్లించకపోతే మున్సిపాలిటీలు కనెక్షన్లు కట్ చేయడం మినహా మరో మార్గం లేదన్నారు. ఒక్కో సబ్ స్క్రైబర్ నుంచి నెలకు రూ.8 వసూలు చేయాలని ఎల్ఏడీ శాఖ ఎల్జీకి పంపిన ఫైలును ఆమోదించారు.

మండల స్థాయి స్పందన

ఉప్పలగుప్తం: మండలంలోని తహసీల్దార్ కార్యాల యంలో సోమవారం మండల స్థాయి స్పందన కార్య క్రమం అన్ని శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ స్పం దనకు ఒక అర్జీదారుడు మాత్రమే హాజరయ్యారు. ప్రతి సోమ వారం జరిగే స్పందనకు అర్జీదారులు మండల స్థాయి సమస్యలను మండలంలోనే పరిష్క రించుకోవాలని అధికారులు సూచించారు.

సృజనాత్మకతే భవిష్యత్‌కు దిక్సూచి



స్మార్ట్ ఫెర్టిలైజర్ అప్లికేటర్‌ను ప్రదర్శిస్తున్న శ్రీమహాలక్ష్మి



లోకాస్ట్ గ్రాస్‌కటర్‌ను ప్రదర్శిస్తున్న శశిసాయితేజ



ఆటోమేటిక్ రెయిన్‌షెడ్‌ను ఆవిష్కరించిన సాలగ్రామ విశ్వక్

- రాష్ట్ర స్థాయిలో నూతన ఆవిష్కరణలతో ఆకట్టుకుంటున్న విద్యార్థులు
- నేడు జాతీయ వైజ్ఞానిక దినోత్సవం

యానాం: 'మీ అబ్బాయికి తెలివితేటలు శూన్యం. ఎందుకు పనికిరాని మొద్దు.. అని రాసి ఉన్న చిన్నపేపరును ఓ పిల్లాడి చేతికిచ్చి పంపారు ఉపా ధ్యాయుడు. అది చదివిన ఆ పిల్లవాడి తల్లి మరో కాగితం రాసి ఉపాధ్యాయుడికి పంపింది. అందులో మా అబ్బాయి మీకు అర్థం కాలేదు. వాడిని అర్థం చేసుకునే స్థాయి మీకు లేదని కూడా నాకర్థమైంది. బాబును ఇక పాఠశాలకు పంపను. ఇంట్లోనే అన్నీ నేర్పిస్తానన్ని రాసి ఉంది. ఆ మొద్దబ్బాయి ఎవరో కాదు విద్యుచ్ఛక్తితో వెలిగే బల్బును కనుగొని నేటి ప్రపంచానికి విద్యుత్ వెలుగులతో నింపిన గొప్ప శాస్త్రవేత్త 'థామస్ అల్వా ఎడిసన్'.. అతడి తల్లిలానే చిన్నారుల్లో ఉన్న సృజనాత్మకతను విద్యార్థి స్థాయిలోనే గుర్తించి వెలుగులోకి తీసుకొస్తే భవి ష్యత్ శాస్త్రవేత్తలు తయారవుతారు. నేడు జాతీయ వైజ్ఞానిక దినోత్సవం సందర్భంగా 'సాక్షి' అం దిస్తున్న ప్రత్యేక కథనమిది..

నూతన ఆవిష్కరణలతో భళా

మనదేశంలో ఏటా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. కాంతి కిరణాలపై పరిశోధన సాగించి ఆయన ఫిబ్రవరి 28, 1928న తన రామన్ ఎఫెక్ట్‌ను కనుగొని ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి గుర్తింపు తీసుకొచ్చారు. దీనికి గాను మొదటి నోబెల్ ప్రైజ్ సాధించిన భారతీయ శాస్త్ర వేత్త రామన్. అలాంటి శాస్త్రవేత్తల్ని స్ఫూర్తిగా తీసుకుని నూతన ఆవిష్కరణలతో యానాం విద్యా ర్థులు రాష్ట్రస్థాయిలో రాణిస్తున్నారు. యానాంకు చెందిన విద్యార్థులు ఇటీవల దక్షిణ భారతస్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనలో నూతన ఆవిష్కరణ లతో తమ ప్రతిభను చాటారు. స్థానిక రాజీవ్‌గాంధీ ప్రభుత్వ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి కొండేపూడి శశి సాయితేజ 'లోకాస్ట్ గ్రాస్‌కట్టర్' ఎగ్జిబిట్‌ను తయారుచేసి ప్రత్యేక బహుమతి సాధించాడు. 8వ తరగతి విద్యార్థిని పెమ్మాడి శ్రీమహాలక్ష్మి రైతాంగా నికి ఉపకరించే 'స్మార్ట్ ఫెర్టిలైజర్ అప్లికేటర్'ను, రీజెన్సీ స్కూల్ 7వ తరగతి విద్యార్థి సాలగ్రామ విశ్వక్ 'ఆటోమేటిక్ రెయిన్ షెడ్' ఆవిష్కరణలు సైతం దక్షిణభారతస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శ నకు వెళ్లి అందరి ప్రశంసలు అందుకున్నాయి.

దోమల నియంత్రణకు చర్యలు శూన్యం

- వీధి లైట్ల తీరూ అంతే
- కౌన్సిల్ సమావేశంలో అధికారులపై మండిపడిన కౌన్సిలర్లు



కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సత్య నాగేంద్రమణి

అమలాపురం టౌన్: 'పట్టణంలో దోమలు విపరీతం గా పెరిగిపోయాయి. వాటి నివారణకు చర్యలు శూన్యం. గతంలో ఫాగింగ్ మెషీన్లతో దోమలను తరి మికొట్టేవారు. ఇప్పుడు అదీ లేదని' పాలక, ప్రతిపక్ష కౌన్సిలర్లు అధికారులపై ముకుమ్మడిగా మండిప డ్డారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేం ద్రమణి అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో పలు అం శాలపై పాలక, ప్రతిపక్ష కౌన్సిలర్లు అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. పట్టణంలో వైరల్ జ్వ రాలు ఎక్కువగా ఉన్నా, దోమల గురించి అసలు పట్టించుకున్న దాఖలాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి ఏఈ వెంకటేశ్వరరావు కౌన్సిల్‌కు బదులిస్తూ మున్సిపాలిటీకి ఉన్న ఫాగింగ్ మెషీన్లు మరమ్మతుల్లో ఉన్నాయని, వచ్చే శుక్రవారం నాటికి అవి అందుబాటులోకి వస్తాయని చెప్పారు. వీధి లైట్ల విషయంలోను అధికారుల తీరు ఇలానే ఉందం టూ కౌన్సిలర్లు చిత్రపు రామకృష్ణ, బండారు గోవిం దు ధ్వజమెత్తారు. రవణంవీధిలో డ్రెయిన్ ఆధునికీక రణకు నిర్దేశించిన కాంట్రాక్టర్ ఇంత వరకూ పనులు మొదలు పెట్టకపోవడం వల్ల ఆ ప్రాంతం ముంపు నకు గురవుతోందని మున్సిపల్ వైస్‌చైర్మన్ తిక్కిరెడ్డి వెంకటేష్ పేర్కొన్నారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లె క్స్‌ల్లో పలు దుకాణాలకు లీజుదారుల నుంచి అద్దెలు వసూలు చేయడంలో రెవెన్యూ విభాగం నిర్లక్ష్యం చేస్తోందని కౌన్సిలర్ గొవ్వాల రాజేష్ ప్రశ్నించారు. ప్రతిపక్ష కౌన్సిలర్లు బొర్రా వెంకటేశ్వర రావు, పడాల శ్రీదేవి, గండి హారిక, అబ్బిరెడ్డి చంటి తదితరులు దోమలు, వీధి లైట్లు, డ్రెయిన్ల వంటి సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. తాగు నీటి సరఫరాకు బడ్జెట్‌లో రూ.53 లక్షలు చూపిస్తే, జనరేటర్ల ఖర్చు రూ.35 లక్షలు చూపించిన వైనంపై వివరణ ఇవ్వాలని పలువురు కౌన్సిలర్లు పట్టుబ ట్టారు. బడ్జెట్‌లో అవసరాలకు అనుగుణంగా ఎప్పు డైనా ఖర్చు చేసేందుకు వీలుగా కొంత మొత్తాన్ని చూపిస్తామని అధికారులు వివరణ ఇచ్చారు. కార్య క్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు నానిరా జు, మున్సిపల్ కమిషనర్ ఒమ్మి అయ్యప్పనా యుడు, కౌన్సిలర్లు మట్టపర్తి నాగేంద్ర, సంసాని బులినాని, నాగారపు వెంకటేశ్వరరావు, డీఈఈ కె.అ ప్పలరాజు, ఈఏ హేమంత్ కమల్ తదితరులు పాల్గొన్నారు.

చాంబర్ అధ్యక్షుడిగా మరోసారి తాతాజీ ఎన్నిక



చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా ఎన్నికైన తాతాజీని సత్కరిస్తున్న దృశ్యం

అమలాపురం టౌన్: అమలాపురం ది అసోసియేషన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా కల్వకొలను తాతాజీ మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక హైస్కూలు సెంటరులోని యెండూరి ఫంక్షన్ హాలులో ఆదివారం రాత్రి జరిగిన చాంబర్ సమావే శంలో తాతాజీని మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నుకు న్నారు. గత 16 ఏళ్లుగా తాతాజీ ఈ పదవిని నిర్వహి స్తున్నారు. చాంబర్ కార్యదర్శిగా యెండూరి నాగేశ్వర రావు ఎన్నికయ్యారు. చాంబర్ గౌరవాధ్యక్షుడు బోనం కనకయ్య నూతన అధ్యక్ష, కార్యదర్శుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారిద్ద రినీ సత్కరించారు. కార్యక్రమంలో చాంబర్ గౌరవ కార్యదర్శి వంకాయల రాఘవరావు, కట్టోజు సన్న య్యదాసు, సప్పా నాగేశ్వరరావు, అనిల్‌కుమార్, సం గినీడి బాబులు, తిక్కిరెడ్డి రాంబాబు, మట్టపర్తి మురళి తదితరులు పాల్గొన్నారు.

నవధాన్యాల సాగుపై అవగాహన ర్యాలీ



నవధాన్యాల సాగుపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, రైతులు

అల్లవరం: ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో నవధాన్యాల సాగుపై సోమవారం అల్లవ రం, కోడూరుపాడు, మొగళ్ళమూరు, బెండమూర్లంక గ్రామాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సం దర్భంగా ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా మార్కెటింగ్ దేవి మాట్లాడుతూ నవధాన్యాల విత్త నాలు విత్తడం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. నవధాన్యాల సాగుతో నేలలో సూక్ష్మజీ వులు వృద్ధి చెందుతాయన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పీఆర్‌పీ బాబురావు, అప్పారి వెంకటరమణ, నాగభూషణం పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు ప్రారంభం



దేవతా విగ్రహాలకు జలాభిషేకం చేస్తున్న భక్తులు

తాళ్లరేవు: స్థానిక పంచాయతీ పరిధిలోని రంగనా యకపురంలో కొత్తగా నిర్మించిన కోదండ రామాల యంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వేద పండితులు వెంకటేశ్వర శర్మ నేతృత్వంలో ఆలయ నిర్మాణకర్త మంతెన భువనేశ్వరీ వర్మ ఆధ్వర్యంలో తొలిరోజు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, యాగశాల ప్రవేశం, మండప ఆరాధనలు, వేద పారాయణ నిర్వహించారు. మహిళలు సీతా పరివార సమేత రామచంద్రమూర్తి, గణపతి, సరస్వతీ దేవి విగ్రహమూర్తులకు జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ప్రసాదరాజుకు నివాళి



ప్రసాదరాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు

అమలాపురం టౌన్: ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మామిడికుదురు ఎంఈవో దివంగత కారుపర్తి ప్రసాదరాజుకు ఆంధ్రప్రదేశ్ బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ నివాళులర్పించింది. అమలాపురంలోని జిల్లా శాఖ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రసా దరాజు సంతాప సభలో జిల్లా కన్వీనర్ కేతా భాస్కర రామారావు మాట్లాడుతూ ప్రసాదరాజు సేవలను కొని యాడారు. తొలుత ప్రసాదరాజు చిత్రపటానికి జిల్లా శాఖ నాయకుడు యల్లమిల్లి సత్యనారాయణ పూలమా లలు వేసి నివాళులర్పించారు. సంతాప సభలో జిల్లా కన్వీనర్ భాస్కర రామారావు, జిల్లా సంఘం నాయకులు రాజులపూడి సుబ్రహ్మణ్యేశ్వరరావు, జీవీ రమణ, బళ్ల శివ కుమార్, బి.అప్పారావు తదితరులు సంతాపం తెలిపారు.

అనధికార చెరువులకు విద్యుత్ కనెక్షన్ జారీపై ఫిర్యాదు

అల్లవరం: కొమరగిరిపట్నం శివారు ఎస్.రామేశ్వరం బ్రిడ్జికి ఆనుకుని ఉన్న 52 ఎకరాల అనధికార ఆక్వా చెరు వులకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంపై గ్రామానికి చెందిన మల్లాడి నరేష్, పంతాడి సత్యనారాయణ స్పందనలో సోమవారం ఫిర్యాదు చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా నదీ పాయ మీదుగా కేబుల్ ఏర్పాటుచేసి సాగు చేసేందుకు సిద్ధమవుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. చేపల వేటకు ఆటంకంగా ఉన్న అనధికార విద్యుత్ కనెక్షన్‌ని తొలగించాలని రెవెన్యూ, డ్రైయిన్స్, విద్యుత్, మత్స్యశాఖల అధికారులకు ఫిర్యాదు చేశారు.

ఉపాధి పనులను పరిశీలించిన సర్పంచ్

అల్లవరం: బోడసకుర్రు పంచాయతీ పరిధిలోని ఉపాధి కూలీలు చేపట్టిన ప్రధాన కాలువలో గుర్రపు డెక్క తొలగింపు, రోడ్డుకి ఇరువైపులా ఉన్న జంగిల్ తొలగింపు పనులను సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి సోమవారం పరిశీలించారు. బోడసకుర్రు ప్రధాన కాలువ నుంచి ఆర్‌డబ్ల్యూఎస్ ప్రాజెక్టుకు నీటిని తర లిస్తున్న నేపథ్యంలో కాలువలో చెత్త తొలగింపుకు ఉపాధి పనులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న ఉపాధి పనులను సర్పంచ్ దగ్గరుండి పర్యవేక్షించారు. కార్యక్రమంలో కార్యదర్శి దుర్గా శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్యామ్, వైఎస్సార్‌సీపీ నాయకులు అంబటి శ్రీను పాల్గొన్నారు.

పద్య కవితా పోటీల విజేతగా బీవీవీ

అమలాపురం టౌన్: విజయవాడ కవితాలయం సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆన్‌లైన్ ద్వారా నిర్వహిం చిన పద్య కవితా పోటీల్లో అమలాపురానికి చెందిన కవి బీవీవీ సత్యనారాయణ ప్రథమ విజేతగా నిలిచారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి అనేక మంది కవులు, సాహితీవేత్తలు ఈ పోటీల్లో పాల్గొన్నారని కవి బీవీవీ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. బీవీవీను డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జిల్లాకు చెందిన పలువురు కవులు, సాహితీవేత్తలు అభినందించారు.

వైభవంగా వారాహి అఖండ హోమం



100వ రోజు వారాహి అఖండ హోమాన్ని నిర్వహిస్తున్న భక్తులు

అమలాపురం టౌన్: స్థానిక విద్యుత్ నగర్‌లోని ఆదిశేష నిల యంలో జరుగుతున్న అఖండ దీప సముఖంలో వారాహి అఖండ హోమం సోమవారం 100వ రోజుకు చేరుకుంది. 116 రోజులు నిర్వహించనున్న ఈ హోమంలో పడాల వెం కటేశ్వరరావు, ధనలక్ష్మి దంపతులు 100వ రోజు హోమాన్ని నిర్వహించారు. అనంతరం జరిగిన అన్న సమా రాధనలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. శ్రీగౌతమ మహర్షి అక్షయ పాత్ర ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ క్రతువులో ఆ సంస్థ ప్రతినిధులు గొవ్వాల అచ్యుతరా మయ్య, తూము దొరబాబు, పోతురాజు కనకదుర్గ తది తరులు పాల్గొన్నారు.